క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భువనగిరి : పట్టణంలోని మీనానగర్‌లో గల 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ సాయికృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలో గల మీనానగర్, బస్టాండ్ నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఆయా ఏరియాలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరాలో అంతరాయానికి సహకరించాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత కార్మికులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

తుర్కపల్లి: మండలంలోని వెంకటగిరి లక్ష్మీనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమవుతాయని ఆలయ పురోహితులు వెన్నకూచి రాంమోహన్‌శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 23న శ్రీలక్ష్మీనరసింహ స్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

బీసీ కులగణన చేపట్టాలి

చౌటుప్పల్ : రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టాలని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ చినుకని శివప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులగణన తర్వాత రిజర్వేషన్లు 50శాతానికి పెంచి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. కులగణన చేపడుతామని ఇచ్చిన హామీని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుకోవాలన్నారు.

బంగారు ఆభరణం చోరీ

భువనగిరి క్రైం: పట్టణంలోని తారకరామనగర్‌లో ఇంటిలో బంగారు ఆభరణం చోరీ జరిగిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం.. తారకరామ నగర్‌కు చెందిన జానకమ్మ రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడును ఏప్రిల్ 17న తన ఇంట్లో ఓ స్టీల్ బాక్స్‌లో పెట్టింది. ఆదివారం స్టీల్ బాక్స్‌ను తెరిచి చూడగా పుస్తెలతాడు కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులను, బంధువులను, పక్కింటివారిని అడిగింది. అయినా పుస్తెలతాడు దొరకకపోవడంతో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై వీరస్వామి తెలిపారు.

ఎప్‌సెట్ ఫలితాల్లో విద్యార్థిని ప్రతిభ


గిరిజ


భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన అర్థం నరేశ్, స్వాతి దంపతుల కుమార్తె గిరిజ శనివారం విడుదలైన ఎప్‌సెట్ ఫలితాలలో 89.64 శాతం మార్కులతో 1763 ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచింది. ఉత్తమ ప్రతిభ కనబర్చిన గిరిజ ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలనే తన లక్ష్యమన్నారు. తాను ఉత్తమ ర్యాంకు సాధించడానికి తల్లిదండ్రులు, అధ్యాపకులు ఎంతో ప్రోత్సహించారన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం


తాళి బొట్టు చూపెడుతున్న అర్చకులు

బొమ్మలరామారం: మండలంలోని మర్యాల గ్రామంలో వీర బ్రహ్మేంద్ర స్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాముల పర్తి రాంబ్రహ్మంచారి, పులిమామిడి శ్రీనివాస్ చారి, విఠల్ చారి, బాల బ్రహ్మచారి, రామకృష్ణ చారి,నరేష్ చారి, భిక్షపతి చారి పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లిలో ఆదివారం శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ , అనంత రెడ్డి, పాశం సత్తి రెడ్డి, రవి, లక్ష్మారెడ్డి, బాపు రావు, బంతిని సహదేవ పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన దుర్గమ్మ పండుగ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి పింగళ్‌రెడ్డి, పంజాల శ్రీకాంత్‌గౌడ్, పెంటయ్య, అశోక్‌రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


భువనగిరి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

భువనగిరి : మండలంలోని అనంతారం గ్రామ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 1986–2004 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం 1992–93 బ్యాచ్‌కు చెందిన సత్యవతికి కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ సలీం, ఉపాధ్యాయులు విద్యాసాగర్‌రావు, మల్లేశం, బాల్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు ఫక్కీర్ కొండల్‌రెడ్డి,కర్రె శ్రీశైలం, శ్రీహరి, మల్లేశం, బోయిన మల్లేశం పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని వీరవెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన 2012–2013 ఏడవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండీ.గఫర్, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ, విద్యార్థులు సుర్వి రాజేష్, బాల్‌రాజ్, సోకం రాజశేఖర్, నల్లమాస మహేష్, తోటకూరి రవీందర్, బి.వీరేష్, బి.శ్రీకాంత్, టి.అలివేల, స్వాతి, రాధిక, అనిత, మాదవి పాల్గొన్నారు.


భువనగిరి రూరల్ : వీరవెల్లిలో..


బొమ్మలరామారంలో..

మోటకొండూరు : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన 1995–96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారదు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో సన్మానించారు. అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో బోట్ల యాదగిరి , ఉపాధ్యాయులు కొంతం అంజిరెడ్డి, కృపాకర్ రెడ్డి, లక్ష్మయ్య, జనార్దన్, పూర్ణచంద్ర, కమిటీ సభ్యులు రేగు చంద్రశేఖర్, నరసింహ గాధగాని మాణిక్యం, గిరబోయిన శ్రీశైలం, కర్ర శ్రీను, బబ్బూరి సిద్దేశ్వర్, మారబోయిన బాస్కర్, వంగపల్లి శ్రీనివాస్, బొట్ల నర్సింగరావు, రామడుగు రజిత, బోడ రమణి, కొరటికంటి శ్రీదేవి, ఎండీ ఆజిమస్తాన్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

చాడలో..

మండలంలోని చాడ గ్రామంలోని ఉన్నత పాఠశాలకు చెందిన 2003–2004 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు బోదించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండి పవన్, ఎండీ అన్వర్, పాండు, మచ్చుందర్, మల్లేశ్, కృష్ణ, మంజుల, పద్మ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో గల జెడ్పీ హై స్కూల్ 1995–96 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, హన్మంతరెడ్డి, నాగార్జున, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


రాజాపేటలో...

రాజాపేట: మండలంలోని పారుపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలకు చెందిన 2008–2009 పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి, ఎంబీ గౌస్, సంజీవులు, సుదర్శన్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.


మోటకొండూరు : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న ఉజ్జిని రత్నాకర్‌రావు

భూదాన్‌పోచంపల్లి : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఉజ్జిని రత్నాకర్‌రావు అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన తాపీ సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన థంబ్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు కొత్త రేషన్‌కార్డులు, నెలకు రూ.6వేల పెన్షన్, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10లక్షల బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు ఎండీ ఇమ్రాన్, జిల్లా అధ్యక్షుడు గోరెటి రాములు, నాయకులు దాసరి లక్ష్మయ్య, మండల అధ్యక్షుడు చేరాల లింగయ్య, ఉపాధ్యక్షుడు దేవిగారి బాలయ్య, ప్రధానకార్యదర్శి కొత్త నరేశ్, రామచర్ల సందెయ్య, పోతగల్ల బాలరాజు, పానమోని ఎట్టయ్య, చేరాల నర్సింహా, పెద్దల యాదయ్య, ఇబ్రహీంపట్నం అంజయ్య, చెరుకు నర్సింహ, చేరాల చిన్న నర్సింహ, కె. బాలయ్య, గోరుకంటి బాలయ్య, జక్కి రమేశ్, గుర్రు బాలయ్య, కొండమడుగు మైసయ్య, పానమోని శ్రీశైలం, చేరాల రాజయ్య, చేరాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ ఉత్సవాలు ప్రారంభం


హోమంలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో లక్ష్మీగణపతి, సీతారామలక్ష్మణ, ఆంజనేయస్వామి దేవాలయ, శ్రీవేణుగోపాలస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాప ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ప్రారంభమయ్యాయి. గణపతిపూజ, పుణ్యాహవాచనం, అంకురారోపణ అనంతరం మూల విరాట్టులకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించారు. మూలమంత్ర, మహా సుదర్శన హోమం నిర్వహించారు. సోమవారం శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించ నున్నారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ ముక్కాముల దుర్గయ్యక విఠాయాదవ్, డైరెక్టర్లు దేశోజు బ్రహ్మచారి, బొడిగె భూపాల్, కంచి శంకర్, ఎర్ర నర్సింహ, జక్కల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


వలిగొండ : ఆర్థికసాయం అందజేస్తున్న లక్ష్మారెడ్డి

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాక ఆవాస గ్రామమైన మర్లపహాడ్‌లో ఇటీవల ఈదురు గాలులతో కూడిన వర్షానికి కొమురెల్లి రాం రెడ్డి ఇంటి పైకప్పు ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆరూర్ లో జక్కుల శంకరయ్య అనారోగ్యానికి గురై మృతిచెందాడు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు వాకిటి అనంతరెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలేపాక చంద్రయ్య, క్షీరబోయిన లింగయ్య, సాయిరెడ్డి, కిరణాకర్, అంజయ్య, మచ్చగిరి, గణేష్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలోని 2004–2005 జిల్లా పరిషత్ పాఠశాల బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం కొండమడుగు గ్రామంలోని తోటి పూర్వ విద్యార్థి బట్టీల జంగయ్యకు రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహేందర్, బాను ప్రకాష్‌గౌడ్, రవి, మహిపాల్, సురేష్‌గౌడ్, గణేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు


ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు అందజేస్తుందన్నారు. ప్రభుత్వానికి ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు రైతులను రెచ్చగొట్టి తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 14 ఎంపీ సీట్లు గెలవబోతుందని జోస్యం చెప్పారు. రైతులకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ చీర శ్రీశైలం కట్టెగొమ్ముల విద్యాసాగర్‌రెడ్డి, ఎం.ఎ ఎజాజ్, తుంగ బాలు, కూళ్ల నర్సింహులు, ఉట్కూరి సురేష్, ముదిగొండ శ్రీకాంత్, శ్రీనివాస్, జహంగీర్, విక్రమ్, రమేష్ పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి


మాట్లాడుతున్న ఏశాల అశోక్

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం సర్వే నెం.28లో 76 ఎకరాల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి 150 గజాల స్థలాన్ని ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు. మండలంలోని హన్మపురంలో ఆదివారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. చాలామంది ఇల్లు లేక ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు కలిసి ఉండడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు నివేష స్థలాలు ఇచ్చి కొత్త ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. పట్టాలు ఇవ్వకుంటే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాగపురి యాదగిరి, రామగోని ప్రవీణ్ కుమార్, కోట శంకర్, మల్లమ్మ, సుష్మిత, పైళ్ల రవీందర్‌రెడ్డి, కందుల లక్ష్మి, నాగమణి, కవిత, ఉప్పలయ్య, అబ్బయ్య, బాల్‌రాజు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

తుర్కపల్లి: వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని పలువురు నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని మాధాపూర్‌లో అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించి పార్టీలకతీతంగా తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలని తీర్మానించారు. ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుంకరిశెట్టయ్య, నర్సింహులు, పలుగుల శ్రీనివాస్, విజయ్, పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పని చేసే పట్టభద్రులందరూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బీజేపీ జిల్లా కమిటీ సభ్యుడిగా జనార్దన్‌గౌడ్

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు బత్తుల జనార్దన్‌గౌడ్‌ను బీజేపీ జిల్లా కమిటీ సభ్యుడిగా నియమిస్తూ ఆదివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాకేశ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేయాలి

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం, బీబీనగర్, గూడూరు, కొండమడుగు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జక్కి నగేష్, దొంతి శ్రీనివాస్‌రెడ్డి, కిషోర్‌గౌడ్, నర్సింహ, జంగారెడ్డి, రాము, కుమార్, పెంటారెడ్డి పాల్గొన్నారు.

యాదాద్రిలో భక్తజన సందోహం


యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ

సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం


భువనగిరి టౌన్ : సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


మోత్కూరు : పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఎం సీనియర్ నాయకుడు రఘుపాల్ అన్నారు. పట్టణ కేంద్రంలో ఆదివారం సుందరయ్య వర్ధంతిని సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కష్ణ, గద్దం వెంకటేష్, నాయకులు గద్దె నరసింహ, అన్నంపట్ల కష్ణ, బోడ భాగ్య, చింతల శివ, లావుడియా రాజు, ఈర్లపల్లి ముత్యాలు, వడ్డెబోయిన వెంకటేష్, గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, ఓవల్దాస్ అంజయ్య, లావుడియా సరిత, వాణి పాల్గొన్నారు.

రామన్నపేట : పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శనీయమని వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సీపీఎం మండల కమిటీ సభ్యుడు బోయిని ఆనంద్ అన్నారు. మండలంలోని నీర్నెముల గ్రామంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వల్లె వెంకట్‌రెడ్డి, బండ జగన్మోహన్ రెడ్డి, బోయిని మల్లేశం, నాగటి లక్ష్మన్, నేమనంది లింగయ్య, నాగటి అంజయ్య, యాదయ్య, బి.సత్తయ్య, సాయిలు, పద్మమ్మ, లింగమ్మ, చంద్రశేఖర్ రామచంద్రం, సిద్దయ్య, అంతయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, మోత్కూరు టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, రాచకొండ రాములమ్మ, అంజమ్మ, అలివేల పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళి

గుండాల : మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దెపురం రాజు, ఎం.డీ ఖలీల్, మహబూబ్, బాలయ్య, జ్యోతి, మల్లయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండీ.పాష, గంగదేవి సైదులు, బందారు నర్సింహ, లక్ష్మణ్, అరుణ్‌కుమార్, కరుణాకర్, దాసు, శ్రీనివాస్, రమేష్, ఊషయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, లక్ష్మయ్య, నర్సింహ, యాదయ్య, యుగేందర్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్లలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, నాయకులు తుమ్మల యాదయ్య, మర్రిపల్లి మల్లయ్య, అంజయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యుడు కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, నాయకులు గూడురు కృష్ణారెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, దుబ్బాక జగన్, వడ్డేపల్లి యాదగిరి, అలీ, పానమోని కృష్ణ, ఉపునూతుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ కొక్కొండ లింగయ్య, నర్సింహ, వెంకటేశం, శ్రీనివాస్, రాజు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగు, బీబీనగర్, ముగ్దుంపల్లి గ్రామాల్లో ఆదివారం పుచ్చపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు దేవేందర్‌రెడ్డి, వెంకటేష్, శ్రీరాములు, శ్రవణ్, యాదమ్మ, కిరణ్, కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

వర్కట్‌పల్లిలో..

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్టు రవీందర్ రెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, ఆకుల మారయ్య, రొండి రాములు, రొండి మల్లేశం , గోగు కిష్టయ్య, మల్లేశం, లక్ష్మయ్య, లక్ష్మమ్మ, స్వప్న, బాబు తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ : సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


ఆత్మకూరు(ఎం): పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


రామన్నపేట: నీర్నెములలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

బీజేపీ నాయకుల ప్రచారం

గుండాల: ఖమ్మం – వరంగల్ – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అచ్చయ్య, మండల అధ్యక్షులు రావుల మల్లేష్, మచ్చ వివాకర్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, రమేష్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి పట్టభద్రులు మద్దతునిచ్చి గెలిపించాలని బీజేవైఎం నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషె నరేష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

రామన్నపేట : విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రముఖ కవి కుక్కడపు రమేష్ అన్నారు. మండలంలోని మునిపంపులలో గ్రామంలో ఆదివారం భగత్‌సింగ్ విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి ఇంటర్ కోర్సుల ఎంపికపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నిర్వాహకులు తొల్పునూరి చంద్రశేఖర్, బొడ్డుపల్లి వెంకటేశం, తొల్పునూరి శ్రీనివాస్, ఉంద్రాతి నర్సింహ, తాళ్లపల్లి జితేందర్, కుక్కడపు స్వామి, శిరిషాల యాదగిరి, గంటెపాక శివ, జంపాల దినేష్, బత్తిని సందీప్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా బైక్‌లు ఢీ.. ఒకరికి గాయాలు

భువనగిరి క్రైం: ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొనగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన భువనగిరి పట్టణంలోని మెయిన్ రోడ్డుపై గల మానస హాస్పిటల్ సమీపంలో ఆదివారం జరిగింది. వివరాలు.. బొమ్మాయిపల్లి గ్రామానికి చెందిన దాసరి యాదగిరి బైక్‌పై భువనగిరికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. అతడు పట్టణంలోని మానస హాస్పిటల్ సమీపంలోకి రాగానే ఎదురుగా బైక్‌పై వస్తున్న నగేష్ ఢీకొట్టాడు. ప్రమాదంలో యాదగిరి తీవ్రంగా గాయపడ్డాడు. యాదగిరిని ఏరియా ఆస్పత్రికి తరలించారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. ఎస్ఐ అరుణ్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.